శ్రీ

పరబ్రహ్మణేనమః

శ్రీ భక్తపాలన శతకము

ఇయ్యది

జగన్నాథ కృష్ణానందకవులచే రచియింపఁబడి

ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు, 1000 ప్రతులు.

రాజమహేంద్రవరము

శ్రీవిద్యానిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1913

వెల రు 0—2—0 లు

OFFICE OF THE REGISTRAR OF ... MADR...

విజ్ఞాపనము

ఆర్యసోదరులారా!

నేనీశతకంబును నానివాసస్థలంబగు నన్నదేవరపేటయను గ్రామంబున వ్రాయమొదలిడి యియ్యది ప్రారంభించిన కొలఁదిదినములలో నెర్నగూడెముగ్రామనివాసులును, సారకవితావిశారదులును, అగు శ్రీనాదెళ్ళ కృష్ణానందకవిగారు దాము సంస్కృతవిద్యాభ్యాసాభిలాషచే నుపాధ్యాయత్వంబునకు నన్ను వేఁడి,

ఉ. భూసుర! మీసుసంగమునఁ ♦ బుణ్యుఁడనౌట లభించునంచు సం
తోసముతోఁ డనుంటి, నిదె ♦ తోడ్కొనివచ్చెదతామసంబులే
దోసఖ! మీరువేఱెమఱి ♦ యోచనసేయకుఁడయ్య! సంస్కృతా
భ్యాసమొనర్పనెంచుననుఁ ♦ బాయకుఁడయ్య! వయస్య! మ్రొక్కెదన్

ఇత్యాదికంబులగు పద్యరత్నంబులచే నలంకరింపఁబడిన యనేకంబులగు లేఖారాజంబుల నాకడకుఁ బంపిన ననేకగ్రామంబులనుండి విద్యాభిలాషులగు పురుషులచే మదానయనసూచకంబులగు నుత్తరంబులనేకంబులు వచ్చినను వానినన్నిఁటిని ప్రస్తుతము నిరాకరించి సుహృదయులగు వీరికోరికనంగీకరించి 21 జూలై 1913 సం॥ తారీఖున నెర్నగూడెము గ్రామంబునఁ బ్రవేశించితిని. నేనాగ్రామంబునఁ బ్రవేశించునప్పటికి నాశతకంబునఁ బదునాఱుపద్యంబులనే వ్రాయఁగలిగితిని. పిదప నీశతకంబున వ్రాయఁబడిన పద్యంబుల శ్రీకృష్ణానందకవిగారువిలోకించి యీశతకములోఁ గొన్నిపద్యంబుల వ్రాయవలెనను కోరిక దమకుఁ గూడ నుదయించినట్లు వారిసంభాషణమువలన గ్రహించి మీరుఁగూడ వ్రాయుఁడని నేను బురిగొల్పితిని. పిమ్మట మేమిరువురమును శతకమును సమాప్తి

చేసితిమి. కరుణాకటాక్షవీక్షణాలంకృతుండగు నప్పుండరీకాక్షుని యను గ్రహవశంబున నీశతకము నొక్కపక్షంబుననే పరిసమాప్తి నొందింపఁగల యదృష్టముపట్టినది. నాసంసారమునకు సరిపడిన యేదియో కొంతవేతన మిచ్చువారు నమగ్రిమంబున నన్నుఁ బ్రవేశపెట్టుటసంస్కృత విద్యాభ్యా సంబునకే గనుక పఠనపాఠంబులచే మాకుఁ దీరికలేకున్న నెట్టులో కొంత కాలము నీరూపకంబున వినియోగపరుపఁ గలిగితిమి. నేనిదివరకు సత్య భామాపరిణయము, ధనేషణ, మున్నగు గ్రంథములు రచించినను నిర్ధనుండ నగుటచే ముద్రణంబునఁ గృతార్థతఁ జెందలేకపోయితిని. ఇప్పుడు నిరా యాసముగ, నిష్ప్రయత్నముగ, మాకుఁ దోడ్పడి ముద్రణకు మూల్యము నొసంగి పరమేశ్వరకరుణచేఁ గృతార్థులైన అడవి పర్వతవర్ధనాంబగారికి నెంతయుఁ గృతజ్ఞులము.

ఉ. పాండితిఁ జూతురా యదియుఁ ♦ బాణితలామలకంబు గాదు నా
కుంఠునయున్న బ్రౌఢమయి ♦ యొప్పదు, వింతవర్ణయుక్త బా
లుండను, శాస్త్రపాఠముల ♦ లోఁగడతేరినవాఁడఁ గా నహో
పండితులార! మన్ననకుఁ ♦ బాత్రుఁడ లోపములెన్నియుండినన్.

సీ. ఆంధ్రగీర్వాణభా ♦ షాంగనామణులిరు
దెసల వింజామరల్ ♦ విసరుచుండఁ
గవితాయువతి గజ్జె ♦ గట్టి నాట్యముసేయ
మను పుణ్యభాగమం ♦ దనువసింప
నాగ్నేయపాశకా ♦ లాభ్యంతరోద్యోగ
మతిపాండితీక వన్నె ♦ నతుకుచుండఁ
దనకీర్తికాంతది ♦ గ్దంతిదంతస్థమ్ము
జాలంపు లికలపైఁ ♦ దూలియాడఁ

తే. గీ. దణుకుపురమున నివసించి ♦ తనసుశిష్య
సముఁగృతార్థులొనర్చిన ♦ ఘనుఁడు వినుత

(అవతారములు)

ఉ. సారససంభవస్య, విల ♦ సద్ఘ్రితిపుంజపదస్య, వేదహా
ర్త్రారమవేక్ష్య సాగరగ ♦ తంహితుసోమకమంబు ధౌజలా
ధారశరీరమేత్యవిత ♦ తంపరిహాసిత్వమేవ దేవ శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా 73

ఉ. క్షీరపయోనిధావమృత ♦ సిద్ధికరే పృథుమందరాద్రిము
ద్ధారయ తైర్ఘ్యవానిలిమ ♦ దారిషితై స్త్రిదివౌకసైర్భృశం
ధారితపర్వ తోసిశత ♦ ధాగణి తోసిచకూర్మమూర్తినా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుకేలన! భక్తపాలనా. 74

ఉ. ఘోరనిశాచరోసమద ♦ కుంజరరాజబలోహిరణ్యనే
త్రోరుభువంతువానగతి ♦ నోద్ధతినావలయీకృతస్తదో
ధారితరాషసోసిసమ ♦ దప్రభవోసివరాహమూర్తినా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 75

ఉ. సారసనేత్ర మామతిపి ♦ చారయ, రక్ష! దయాకురుష్వబ్రం
ధ్రాంక్షైకజేఃవిను ♦ తేః పితురు గ్రహిరణ్యకస్యప
స్యోరుతరాంతకోసి సమ ♦ దోద్ధతదేహానృశింహామూర్తినా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా 76

ఉ. భూరిసుకర్మసంగ్రహిత ♦ పుణ్యపదస్య హికస్యపస్యబ్రం
ధారక సేవ్యమానపద ♦ తామరసోబలిమేత్యవామనా
కారధరస్సుంతోజనన ♦ కాంక్షమేవ సమాస్యరక్షితాం
భోరుహసంభవాదిసుర ♦ పుంగవ! మామిహారక్ష దేవ! శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా 77

ఉ. పార్థులహింసనేయ్యుసర ♦ పాలురనిర్వ్వదియొక్క మారుసం
ఘోరమొనర్చితదుద్ధర ♦ మయ్యకుండర్పణమాచరించితో

ధారఘురామ; శ్రీపరశు ♦ రాముఁడవై కకుభీమమూర్తివై
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా 78

ఉ. భూరిబలాఢ్య; పంక్తిరథు ♦ పుత్రుఁడవై జనియించి రావణుౝ
ఘోరరణంబులోఁ దునిమి ♦ గోసురమౌనిజనంబులౝ దయా
వారిధివై కృపంగనిన ♦ వాఁడవు నీవగదో మహాప్రభూ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన; భక్తపాలనా. 79

ఉ. సీరధరుండవై తనరి ♦ జిష్ణుఁ కన్నవునై జనించి వి
స్తారపరాక్రమంబున బ ♦ ధప్రికరంబు నుతింప దుష్టసం
హారమొనర్చినట్టి కరు ♦ ణాకర! శ్రీబలరామ మ్రొక్కెదౝ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 80

ఉ. ఘోరక పాపకర్ములగు ♦ వారిసురారుల దుర్మదాంధుల
మీరిన మోహవిద్యలను ♦ మేకొనఁ జేసి జినాత్మజుండవై
కీరితిలోకమందుఁ బరి ♦ కీర్తముగా నొనరించుబుద్ధ! శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 81

ఉ. ధారుణివర్ణధర్మములు ♦ దప్పినవారలు నాస్తికుల్ దురా
చారులు నీకలిౝ బలియు ♦ జాడనెఱింగి కరంబునందు బం
గారపుకత్తిఁ బూని భువి ♦ కల్కివిధమ్మునఁ గంబునెక్కి సం
హారమొనర్చువారిని స ♦ హాయమొనర్తువు భక్తకోటికౝ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 82

ఉ. నేరుపుచాలదమ్మ్యనిను ♦ నే స్తవమొనర్పఁగ నేమిసేతునే
దారిని రక్షసేయుదువు ♦ దుర్మనమొప్పులభించునాకు నిన్
జేరుమపాయమెట్టిది యి ♦ సియిది యొంటటిపాపజన్మమో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 83

ఉ. ఏర! మహాత్మయింటి పను ♦ లెల్ల విదౝ దిగద్రొక్కి నీదునే
వారతినిన్ను గందునను ♦ నట్టిదురాశకుఁ జిక్కి నీసము

ల్లేరని రెంటికిన్ జెడిన ♦ రేవడిచందమె యైతినెట్లకో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 84

ఉ. పేరునధర్మరాజుతన ♦ పేర్మిదలంపఁగ వేపవిత్తనన్
గోరిన నిచ్చువాఁడవని ♦ కోమలచిత్తుఁడవంచునున్ దయా
వారిధివంచునిన్ బుధులు ♦ వాకొనుటెల్ల నసత్యమంచున
న్నారయకుంటఁ దోచెనిఁక ♦ నైనను బ్రోచినసవ్వి సత్యముల్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 85

ఉ. కోరినుతింపఁజాలియును ♦ గొంతచెమర్చునో యేమొ? వేఁడివే
సారిననీదుమానసము ♦ సాధ్యమయోమయమే? ద్రవించునే
దూరుదునన్న నాలుక మ్రు ♦ దుత్వముదప్పి వచింపనోపు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 86

ఉ. నారదుఁడాదిగామునిజ ♦ నంబులు వేఁడెడి కాలమందున
వ్వారలకెల్ల దర్శనము ♦ వశ్యము నిచ్చుచునుండువాఁడ వీ
తీరున నెందరో బుధులు ♦ తేకువమాలియు నీకు దాసులై
నారుగదాయటంచు మన ♦ మందున గర్వము జెందియుంటినో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 87

ఉ. ఔర? దయాబ్ధివంచుఁగొని ♦ యూసుటెగాని యథార్థబుద్ధిచే
నారయరామదాసుధన ♦ మంతయు నీకిడి రాజబాధచే
నోరువలేక మొఱ్ఱలిడ ♦ నోడకుమంచునుబల్కి నావెరం
డారులహాయనంబు లిక ♦ సద్భ్రమమయ్యాది నిర్దయుండవో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 88

ఉ. పేరునబెద్దయై గుణము ♦ పేదరికంబగు నేతిబీరబం
గారపు పిచ్చుకల్ వలెనె ♦ కల్పితనామము లేమొ? భక్తమం
దారుఁడు, దీనవత్సలుఁడ ♦ నందగు నీబిరుదంబులెల్ల శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 89

ఉ. క్రూరుఁడు వీఁడటంచు మది ♦ గోపము బూనితొ లేక నామొరల్
జేరుటలేదొ? నీచెవులఁ ♦ జేరియుఁ బ్రోవఁ దలంపలేదొ? నే
నేరనుసుమ్ము నిన్వేఁడఁగ ♦ నేమని కెప్పటికేమియంచు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 90

ఉ. నేరములెంచఁబోకుమవి ♦ నీకునగణ్యము లేమియున్న, నే
నేరుచుకొన్న వేయవి, వి ♦ నిందితుఁడీతఁడు వీనిఁగొంపకున్
జేరపరాదటంచుసుతు ♦ జేరపకుండునెతండ్రి యట్టులే
యోరిచిబుద్ధి జెప్పినను ♦ నుత్తమమార్గమునందుఁ జొన్పమీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 91

ఉ. ఓరఘువీర! నీవునను ♦ నుత్తమమైన పథంబునందునన్
జేరపవేని దోసముల ♦ చేఁజెడి నేనొకగడ్డిపోచకున్
మారకలోకమందు నథ ♦ మస్థితినుండుదుగాన నప్పుడా
పేరు ప్రతిష్ఠలీవనుభ ♦ వింపవలెన్ జుమినీదుచిత్తమో?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 92

ఉ. క్రూరపుఁగార్యముల్ సలుపు ♦ క్రూరునటంచును గోపగించినన్
దూరఁగఁబోకు మందుఁగల దోషమునీదియె యెట్టులన్న భూ
మీరమణుండు రాష్ట్రకృత ♦ మేదురపాపము జెందునేగదా?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 93

ఉ. చూరునుబట్టి వ్రేలుమను ♦ జున్ జరణంబులఁ బట్టిలాగున
ట్లీరసమూని నీవునను ♦ నెంచకయుండిన నీపదంబులే
సారెకుబట్టుచుండెదన సా ♦ ధ్యఁపుమొండినిబండనేను శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 94

ఉ. ఓరిమిబట్టలేక సుగు ♦ ణోదధి నోటికివచ్చినట్లుగా
దూరితినెన్నియోపరులు ♦ దుఃఖము నాపుకొనంగలేక నే
తీరునరకునీయపని, ♦ తేకువమాలినపందనైతిరా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 95

ఉ. వేఁగొనరింపఁబోను కపి ♦ వీరుఁడు వాలిభవచ్ఛరార్తుఁడై
దూరఁగలేదె, యాతనికి దుర్లభమోక్ష మొసంగలేదెయే
తీరుననైన బ్రోచెదవు ♦ దేవుఁడవింతకువంతయేల? శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 96

ఉ. సారములైన నీచరణ ♦ సారసముల్ మదినెంచి భక్తమం
దారుఁడవన్న నీదుబిరు ♦ దంబుదలంచుచుఁ గొంతకాలమి
ట్లూరట జెందియుందు భవ ♦ దుజ్జ్వలసత్కృపగల్గుదాక శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 97

ఉ. సారవిహీనభోగములవి ♦ చాలవు పొట్టకటంచుగుందనా
క్షీరపయోధిపుత్రిక న ♦ సింపదు గేహమునందటంచునా
కారయఁ జింతలేదు సుగు ♦ ణాకర! నీపదభక్తిజాలదే?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 98

ఉ. నారినినాసహోదరుల ♦ నాతలిదండ్రుల బంధువర్గముల్
మీరినసత్కృపారసము ♦ మేమరమైప్రవహింపవారిపై
నారసిరక్షసేసి మరి ♦ యీనను నిల్పుకొనంగఁ జూడుమా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 99

ఉ. హారతి రామచంద్రునకు ♦ హారతి సద్గుణకల్పవల్లికిన్
హారతి రాక్షసాంతకున ♦ కారతి భక్తఫలప్రదాయికిన్
హారతి నాదుదైవమున ♦ కచ్యుతమూర్తికి నీకు నిచ్చెలున్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 100

ఉ. సారసపత్రనేత్ర ఘన ♦ సారపుదీపికపళ్లెరంబునన్
దీరుగనుంచిహారతిదె ♦ ద్రిప్పెదనీకు, సుమంగళంబులన్
గోరుతుభక్తిచే గొనుము ♦ కోమలిసీతమతల్లి దాసుఁడన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 101

సమాప్తము.

మాస్త్రిగోపాలుడక్కిగా ♦ మూర్తిశాస్త్రి
తనయుఁడను వందనంబుల ♦ నాచరింతు.

చ. చినతనమాదికష్టములఁ ♦ జెందగనీయక నెల్లకాలమున్
గనులకు ఱెప్పలట్లునను ♦ గాచుచు నాయభిలాష దీర్చుచున్
వినుతపతివ్రతాత్వమున ♦ విశ్రుతయై తనరారునట్టి మా
జననికి, మంగమాంబకున ♦ జన్రము మ్రొక్కెద భక్తి పెంపునన్.

చ. తనపనులెన్నియున్నను సు ♦ తా! యివిచక్కనొనర్పుమంచున
న్ననిశము నాకువిద్యలన ♦ నంతముగా గరపింపనెంచు మా
జనకుని గిరి విశ్రుతిని ♦ సజ్జనసంగతుమానసీయునిన్
వినుతియొనర్తు నెల్లపుడు ♦ వేంకటరత్నసుధీవరోత్తమున్,

ఇట్లు,
అనిపెద్ది జగన్నాధశాస్త్రి.

విన్నపము

ఆర్యులారా! నేనెన్నఁడును శాస్త్రముల నెవ్వియు రచించినవాఁడను గాను. పాండిత్యమా మొదలెఱుంగను. కాని చిన్ననాటనుండియుఁ గవనమందభిలాష గలిగి యప్పుడప్పు డీశ్వరభక్తిపూర్వకంబులగు నెవ్వియో పద్దెముల నల్లుచుండెడివాఁడను. నేఁడీశతకమున నేనుగూడ కొన్నిపద్యములను వ్రాసితిని. ఇందుకుఁ జిన్ననాఁటి పాండిత్యశూన్యమగు తద్రచనా కుతూహలమే యొకకారణము. ఇదియుఁగాక సింగ్రిమహాశాలోపాధ్యాయులగు శ్రీ యనిపెద్ది సత్యనారాయణమూర్తిగారి పరిచయమూలమునఁ దత్సోదరులును, శ్రీ తారకనామోపాసకులును, రమణీయకవితావిశారదులును, అన్నదేవరపు శాస్త్ర్యులును, ఏతచ్ఛతకంబునకు ముఖ్యకర్తలునగు బ్రహ్మశ్రీ జగన్నాథశాస్త్రిగారిని సంస్కృతవిద్యాభ్యాసమునం దాసక్తిగలవాఁడనై మత్పురంబునకు వినయపూర్వకముగఁ దోడ్కొని రాఁగలిగితిని. నాఁటనుండియు వారిశుశ్రూషచే ధన్యతనొందుచు మద్గురువులగు వీరిసాహాయ్యమున వీరియాజ్ఞానుసారముగ నిందుఁగొన్ని పద్దెములను రచించితిని. ఇట్లు వీరిసాహాయ్యమును ధైర్యమే నే నిందుఁ బ్రవేశింప సాహసించుటకు ముఖ్యకారణము. ఈశతకంబున (ధారుణిపుత్రీకాహృదయ ధామసుశీల! భక్తపాలనా!) యనునది మకుటముగా నేర్పఱచియుంటచే నేకప్రాసనియమమేర్పడి మాయుభయులకు [illegible] మావేశల నూహలు పొడమకున్న నెట్టులనో శ్రీరామచంద్రమూర్తి కృపావశంబున కొలఁదిదినములలోననే యీగ్రంథమును బూర్తినొందింపఁ గలిగితిమి.

ఉ. నేరనుబద్దెముల్ సలుప ♦ నిక్కములఁగూయుక్తమైన మేల్
దారిని విష్ణుభక్తియె ప్రి ♦ ధానముగా మదినెంచి వ్రాసినా
నారసితప్పులున్నను ద ♦ యామతి మన్ననసేయు వేఁడెద౯
ధీరులు, సత్కవిత్వమునఁ ♦ దేరినవారలు, పండితోత్తముల్.

మాతాపితృస్తుతి

మ. కొమరుల్ గూతులు సేవల౯ దనుపఁగాఁ ♦ గోడండ్రు బూజింప ని
త్యము నన్నంబిడి యెల్లబీదలకు దా ♦ ధన్యాత్మయై భూమిపై
రమణీయోజ్జ్వలకీర్తిచే దగిమహా ♦ లక్ష్మ్యంబ నాతల్లిమో
క్షమునందున్నది నేఁడునాయమకుఁగాం♦క్ష౯ మ్రొక్కెద౯ భక్తితోన్
ఉ. నిత్యము సత్యమేనుడివి ♦ నిర్మలమానస మొప్పనెప్డు స
త్కృత్యములేయొనర్చి పర ♦ మేశ్వరభక్తి కవీంద్రబృంద సం
స్తుత్యయశోభిరాముఁడగు ♦ చుం దివికేగినయట్టి వేంకనా
మాత్యుని, నాదుతండ్రిని, స♦మంజసబుద్ధిఁ దలంతు నిచ్చలు౯.

ఇట్లు,
నాదెళ్ల కృష్ణానందకవి.

* ఈగుర్తుగల పద్యములు నాదెళ్ళ కృష్ణానందకవి విరచితమని యెరుంగునది.

శుభమస్తు — అవిఘ్నమస్తు.

శ్రీ భక్తపాలనశతకము

ఉ. శ్రీరఘువంశవారినిధి ♦ శీతమయూఖ! సమస్తవిష్టపా
ధార! ఘనాఘనాభ! వివి ♦ ధ ప్రకట ప్రతిభాధురంధరా!
సారసపత్రలోచన! వి ♦ శాలయశోలలనామనోహరా!
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 1

*ఉ. భారతి నెన్ని విఘ్నపతిఁ ♦ బ్రార్థనచేసి కవీంద్రబృందముం
గోరి నుతించి, నిన్గొలువఁ ♦ గోరితి ముద్దులుగుల్కు పద్యముల్
నూఱు రచించి నీదగు న ♦ నూనదయన్ మదినెంచి భక్తిఁ గో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 2

ఉ. తీరుగ నూహలీహృదయ ♦ దేశమునందున వందలాదిగాఁ
దారుదయించి, పైకవిత ♦ తంబుగ రావదియేమొ? స్వర్ణదీ
వారిఝురాతివేగనిర ♦ వగ్రహసుందర సత్కవిత్వముం
గూరిచి, నన్ను వేగమ య ♦ నంతతసత్కృపఁ జూచి బ్రోవుమీ!
ధారుణి పుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 3

ఉ. ధారుణినెండమావులకు ♦ దప్పికఁ జెందిన లేడిభాతి ని
స్సారములైన సంసరణ ♦ సౌఖ్యములంగని మోసపోయి వే
సారి త్వదీయపాదజల ♦ జంబుల వేఁడితి రక్షసేయుమా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 4

ఉ. శారదచంద్రచంద్రికల ♦ చందము డిందు నొనర్చునవ్వుతో
మీఱి, సితాంబుజాతముల ♦ మించెడునేత్రయుగంబుతోడ జెం

పారిన నీమొగంబు గను ♦ నట్టి యదృష్టము నాకుఁ గల్గునే?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 5

ఉ. కోరుట లేదు సంపదలఁ ♦ గోరుట లేదు మహీపతిత్వముఁ
గోరుట లేదు భూషలును ♦ గోరుట లేదు గజాశ్వయూథముఁ
గోరుట లే దితోఽధికము ♦ కోరితి నీపదపద్మ సేవయే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 6

ఉ. భారముగాకయుండునె? ప్ర ♦ భాకరవంశపవిత్ర! నీపదాం
భోరుహముల్ భజించివర ♦ ముల్ వరియించెను భక్తులెందరో
ధారుణిఁగల్గియుండ వర ♦ దానమొసంగుటలన్నమాట లే?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 7

ఉ. పారములేనిసంసరణ ♦ బాధలకోర్చిన నోర్తుఁగాక యీ
ధారుణివర్ణధర్మములు ♦ దప్పుటకోర్చిననోర్తుఁగాకయె
ట్లోరువనేర్తు నాస్తికజ ♦ నోక్తులఁగర్ణములందువించునో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 8

ఉ. కోరికలెల్లవీడి నినుఁ ♦ గొల్చుచునీపదపద్మసేవలఁ
దీరి సమస్తజంతుచయ ♦ దేహములందుననాత్మరూపుఁడై
ధారుణినిండెబ్రహ్మమను ♦ ధైర్యముగల్గినవారెపుణ్యులో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 9

ఉ. ఘోరమహాఘముల్ గనుపు ♦ కోసమునై యొనరించి దుర్గతిఁ
జేరుటకంటె పొట్ట దన ♦ చేతధరించుకకొంగుబట్టిభి
క్షారతినుండినన్సుఖము ♦ గాదె పరేహములందుఁ జెప్పమా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 10

ఉ. కారణజన్మమందుఁ గడ ♦ గండ్లను జిక్కి ఫలంబుదక్కకే
తీరునదుర్మదాంధులయి ♦ తెంపువహించినవారినెల్లనీ

వారయుచుండెయున్ గనని ♦ యట్టులనుండఁగతంబదేమిరా!
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 11

ఉ. పూరుషుఁడై జనించుటయు ♦ పుణ్యము దేహికి యగ్రజన్ముఁడై
చేరుటయంతకంటెను వి ♦ శేషము వారలయందునీపదాం
భోరుహముల్ భజింపఁగల ♦ బుద్ధిగలాఁడుమహాఘనుండునూ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 12

ఉ. ఘోరవిపత్పరంపరలఁ ♦ గుందుచు దేశములంటఁబోయిభూ
ధారులవేఁడి వారిపద ♦ దాస్యమొనర్చుటకంటె నింటిలోఁ
జేరి, భవత్పదాంబురుహ ♦ సేవనొనర్చుట భాగ్యమేఁగదా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 13

ఉ. సూరుఁడుపత్త్ర్యహాంబురుహ ♦ చుల్ వెదజల్లుచు సప్రమత్తతన్
దూరుపునందు వేసవన ♦ నూరునితోనుదయించుటల్ మహో
దారతబుకుముల్ జదలఁ ♦ దప్పకయుంట త్వదాజ్ఞగాదె యో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 14

ఉ. నేరుపులెన్ని నేర్చినను ♦ నీరచనాకుశలత్వమేరికిఁ
జేరదుసుద్యుమ్న నీతలఁపు ♦ చేతనెగాదె సమస్తభూతసం
చారముగల్గు నీభువన ♦ సంఘసముద్భవమెంతచిత్రమో?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 15

ఉ. పేరుదలంచుమాత్రమున ♦ భీమమహాదురితవ్రజంబుల
వ్వారిగనాశమౌనఁట భ ♦ వత్పదపద్మముగొల్చుమాత్రనే
చేరువయౌంట మోక్షమిది ♦ చిత్రము నిన్నెడనాడనేర్తుమే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 16

*ఉ. నీరజపత్రిమందుఁగల ♦ నీరముభాతిని దేహిసర్వదా
సారవిహీనసంసరణ ♦ సంగతిలోఁబడి చంచలంబులౌ
క్రూరమనోవికారములఁ ♦ గుందుచు నిన్నెఱుఁగం డొకప్పుడున్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 17

*ఉ. దారకుమారమిత్రధన ♦ ధాన్యగృహాంచితమై తనర్చుసం
సారసముద్రముం గడవఁ ♦ జాలకనే నిఁక భక్తిఁదవ్వత్పదాం
భోరుహయుగ్మసేవలనె ♦ పొద్దులుపుచ్చఁ దలంచుకొంటిశ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 18

ఉ. బీరములేలఁ బల్కనర ♦ విందదళాయతనేత్ర! నిన్మదిన్
జేరిచిసంస్మృతింబడకఁ ♦ జిత్తము నిశ్చలతన్ వహించునా
ధీరుల పాదపద్మములఁ ♦ దెల్లముగాఁ గొలువంగలేదు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 19

ఉ. ఓరఘువీర! నీచరణ ♦ మొక్కనిమేషముగాని గొల్వఁగా
నేరనిదుఃఖభాజనులు ♦ నిర్వృతిఁబొంది యమాలయంబునన్
జేరివిపత్పరంపరల ♦ చేఁ గనుదుఃఖితులౌదురయ్యశ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 20

*ఉ. మారునిఁగన్ననిన్ను సుకు ♦ మారుఁడటంచును, సర్వజీవనా
ధారుఁడవై ననిన్నువర ♦ దాయకుఁడంచు, నుతించునట్టినా
నేరుపులెంతనిన్గొలువ ♦ నేర్చుకొనన్వలెఁగాని సర్వదా
ధారుణిపుత్రికా హృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 21

*ఉ. నీరజబాంధవేందుఘన ♦ నేత్రయుగాంచిత! దీనభక్తమం
దార! వికారదూర! వర ♦ దా! పరమాత్మ! మునీశచిత్తసం
చార! దయాసముద్ర! పరి ♦ చారకుఁడన్ గరుణింపుమయ్య శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 22

ఉ. ఆరయనప్పుడీవటుల ♦ నమ్మునిసత్తియుతోఁడ నేగుచో
నారికి భర్తృశాపశిఖ ♦ నాశనమౌనటుగ్రావదేహసం
చారిణి శాపమోచనము ♦ సల్పినదేవుఁడవంచువింటి శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 23

ఉ. భూరమణీశుసన్నిధికిఁ ♦ బోయినచోరుని భంగి పాపసం
చారుఁడనై తదీయఫల ♦ సంగతిఁగష్టుఁడనై త్వదంఘ్రులన్
జేరిమదీయదోషములఁ ♦ జెప్పితిబుద్ధిజనించెఁ బ్రోవుమా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 24

ఉ. నీరముక్షీరముంగలసి ♦ నీలుగుణంబునువీడి స్వచ్ఛమౌ
తీరున, నీదుభక్తులగు ♦ ధీరులఁ జేరిన పూరుషుండుదా
వారిగుణంబులంగని భ ♦ వత్ప్రదభక్తిఁ బవిత్రుఁడౌను శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 25

*ఉ. వారిధినొక్కగంతుగొని ♦ వానరుఁడెట్లుదరించు, లంకిణిన్
ఘోరరణంబుసల్పిపొరి ♦ గొంటయులంకనుగాల్చుటెంచఁగా
మారుతిశక్యమే? దనుజ ♦ మర్దన నీదయ లేకయుండినన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 26

*ఉ. గారడివాఁడు బొమ్మల న ♦ గణ్యముగాసృజియించుకైవడిన్
పూరుషులన్ సమస్తమగు ♦ భూతములన్ సృజియించునట్టినీ
నేరుపులెల్ల నాహృదయ ♦ నీరజమందున వింతలయ్యెడిన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 27

*ఉ. తారలనెన్నవచ్చు నసు ♦ ధారజమెంచగవచ్చు నీదువి
స్తారమహావతారచరి ♦ తంబులవర్ణన సేయనేర్చునే
నీరజసంభవుండయిన ♦ నేర్తునెనిన్గణుతింపమూఢుఁడన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 28

*ఉ. నేరములేనివాఁ డిచ్చటవి ♦ సిక్కములెక్కకు మీ రెఁబోర్వఁగా
భారముని దెసుమ్ము సుత ♦ భావమునన్ గగుణింపు, నీవు ద
క్కెరుభరింతురీభువన ♦ మేలెఱురాజవు, నీకుదాసుఁడన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 29

ఉ. నేరిచితిన్ విధాతకర ♦ ణిన్ బహువిద్యలు, దేశభాషలున్
దీరుగనబ్బనాకరణిఁ ♦ దేకువగల్గినవారు ధారుణిన్
లేరనసంబరంబె భవ ♦ నీరధినెల్లఁ దరింపఁగావలెన్
బేరుప్రతిష్ఠలుండవలె ♦ విశ్రుతసార్థకజన్మిగావలెన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 30

ఉ. మారశిలీముఖంబులను ♦ మ్రగ్గుచునింద్రియఘోరశత్రుసం
చారమునాపలేక, నిమి ♦ షస్థితసౌఖ్యమునందుఁ జిత్తమున్
జేరిచిబంధమోక్షమగు ♦ సిద్ధపథంబెఱుఁగంను దేహి శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 31

ఉ. దారనటంచు, నామతలి ♦ దండ్రులు చిన్నతనంబునందునిన్
గోరెనమున్ వివాహమునఁ ♦ గూర్చిరిసీకని, దానియిల్లుబం
గారముగాను భూతమున ♦ కన్నభయంకరమైత్వదీయపా
దారుణపద్మసంస్మరణ ♦ మన్ సుధనైనను ద్రావనీయదో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 32

ఉ. ఏర! మహాత్మ! సంసరణ ♦ మిద్దియరణ్య మగమ్యమిట్లునే
నేరకదీనఁ జిక్కువడి ♦ నిల్చితినేమియుఁ ద్రోపదీమహా
ఘోరవిపన్మృగాధిపుల ♦ కున్ వశమై చనిపోవమందుమో
దారినిజూపి నీకృపకుఁ ♦ దార్చెదనందువో చెప్పుమిప్పుడే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 33

ఉ. సారసగంధసంగ్రహణ ♦ సౌఖ్యముఁ జెందుచు సన్నృపుష్ప సం
చారముసేయకుండు నళి ♦ సత్తమురీతి మదీయమానసం
బోరఘువీర! నిన్విడిచి ♦ యుండదు లోకులఁజేరఁబోదు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా! 34

ఉ. వారిజసంభవాద్య మర ♦ వర్యులువేఁడిన నప్పుడీవు భూ
భారనివారణార్థమయి ♦ పఙ్క్తిరథాలయమందుఁ బుట్టి దు
ర్వార బలాఢ్యరావణున ♦ వార్యశరంబులఁ ద్రుంచినాఁడ వౌ
రౌర? మహాత్మ! నీమనుజ ♦ నావనకంకణ మెంతసార్థమో?
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా! 35

ఉ. మేరునగేంద్రసానువుల ♦ మీఁదవసించిన దేవలోకమం
దారమహీజమాత్మకర ♦ తామరసస్థితమైన భూమి పా
లోరుకిరీటరత్నరుచి ♦ రోజ్వలితాంఘ్రి పయోరుహానసీ
ధారుఁడునైన నీకృపకుఁ ♦ దప్పినధన్యత నందనేర్చునే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా! 36

*ఉ. కీరమురామరామయని ♦ కేరిన మాత్రిన బ్రోచినాఁడవా
వారిధిగట్టువోనుమతి ♦ నైఖరికిన్ మునమందినాఁడవా
కారడవిన్ ఫలంబులు ఖ ♦ గంబిడమెచ్చితిగాదె? నీకుని
ష్కారణప్రేమ దాసులదె ♦ నన్గలదా కృపకేమిబాతుఁగన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా! 37

ఉ. మీరిన వేడ్కనీకృతుల ♦ మీఁదనెబుద్ధి జనింపఁగార్య సం
భారములోననీ చరణ ♦ పంకరుహార్చన సర్వపాపసం
హారమటంచు ముఖ్యముగ ♦ నాచరణీయమటంచు నెంచితిన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా! 38

ఉ. వారిజనేత్ర! సీతకయి ♦ వంతదలిర్పఁగ నాఁడు సోదరో
దారునితోఁడఁ గూడుకొని ♦ తద్వనభూమిఁజరించితౌర! సా
ధారణపోలికన్ భువన ♦ ధారణ! నీకదిచెల్లునయ్య! శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 39

*ఉ. క్రూరుఁడ! సీతఁదెచ్చితి ర ♦ ఘుప్రవరుండు వధించునన్న దు
ర్వారవిరోధుఁడై దనుజ ♦ రాజు విభీషణుఁ బొమ్మనంగ నిన్
జేరి నుతింపవానిఁదరిఁ ♦ జేరిచి లంకనొసంగితీవు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 40

ఉ. మేరయొకింతలేక ♦ తనమీఁదవిలోచన నగ్రజుండు దాఁ
జేరుపనోర్వలేక యసిఁ ♦ జేసియు గెల్వఁగలేక నీజతన్
గోరిన నొక్కబాణమునఁ ♦ గూలిచినాఁడవు వాలినేలపై
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 41

*ఉ. శూరుఁడవంచు రావణుఁడుఁ, ♦ సుందరుఁడంచును జుప్పనాతియున్
జారిణిఁ,మిత్రుఁడంచు రవి ♦ జాతుఁడు,నెంచిరిగాని జన్మసం
తారకతారకాఖ్యపర ♦ దైవతమంచు నెఱుంగరైరి నిన్
ధారుణిపుత్రికా హృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా! 42

ఉ. భూరుహపూరితంబు, బహు ♦ భూతసమన్విత, మోషధీలతా
సారవిరాజితంబు, పరి ♦ సర్పితవార్ధి వేష్టితావనీ
భారముపాధియుక్తమగు ♦ పద్ధతి సృష్టినొనర్చితౌర శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 43

*ఉ. నీరదవర్ణదేహ! నళి ♦ నీసమకోమల దీర్ఘబాహ! శృం
గారవిశాలవక్ష! ధవ ♦ ళాయతతామరసాక్ష! మానితో
దారగుణాఢ్య! లోకవిను ♦ తామిత సర్వబలాఢ్య! ప్రోవుమా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 44

*ఉ. హారముగూర్చికొంట కను ♦ పారగ భోజనమాచరించుటల్
దారసుతోదరంబులను ♦ దన్పుటలే కనుసార్థకంబులం
చారయుఁగాని దేహమున ♦ సారెగనిన్ను భజింపలేను శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 45

*ఉ. కోరుటలేదు రాజ్యమును, ♦ కోరుటలేదు ధనంబుఁ జీరలుఁ
గోరుటలేదు, వైరులను ♦ గూల్పఁగఁ జక్రముఁ బంపుమంచు నేఁ
గోరుటలేదు, నిన్మదినిఁ ♦ గొల్చెడిభాగ్యము మాత్రమీఁగదే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 46

ఉ. ఘోరతపంబులేము ముని ♦ కుంజరులట్టులు సర్పలేము గం
భీరరుజాన్వితాత్ములము ♦ భీరులమాత్మ పురాకృతా ఘని
స్సార శరీరవంతులమ ♦ సాధ్యపుకృత్యము లేమొనర్పగా
నేరము నీకుదాసులము ♦ నీదయగోరిన వారమయ్య శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 47

ఉ. దారువునందుఁ బావకు వి ♦ ధంబున దేహమునందు నాత్మవై
యేరికిఁ గానుపింపక త ♦ పించిన యోగులకెల్ల చిత్కళా
ధారుఁడవౌచుఁగన్పడి ము ♦ దంబును గొల్చుచునుందువెంతయుఁ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 48

ఉ. ఘోరభవాంబుధిఁ గనువఁ ♦ గోరిభజించితినిన్ను నావవై
తీరముఁ జేర్పనెంచుమికఁ ♦ దిప్పలఁ బెట్టగఁబోకు భక్తియుఁ
మారుతముద్భవించెఁ గరు ♦ ణానిలవాసముగల్గెనేగదా
పారముజేరవచ్చు నిర ♦ పాయముగా నిఁక శంకలేదు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 49

ఉ. పాతెనువాని దానురక ♦ పట్టిననాతఁడు దన్నిరోధిపై
వేరముఁ జెందినట్లు నిను ♦ వేగమపొందుదమన్న చిత్తముఁ

గూర్చితనింద్రియాళి గుమి ♦ గూడి మనోగమనంబు వాపఁగాఁ
గోరినవానిదూరికయి ♦ కొందుభవత్సుఖదాంతికంబు శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలనభక్తపాలనా. 50

ఉ. నారను సంగ్రహించి భవ ♦ నంబునుగట్టి మెఱుంగుఁ బుర్వునుం
జేరిచిదాని చేతను వి ♦ శేషతటిత్ప్రభచెందుచుండు బం
గారపుపిచ్చుకన్ గనియు ♦ గణ్యభవద్రచనాచమత్కృతిన్
గూరిచిపారవశ్యమున ♦ కున్ వశమైతి నోకానొకప్పుడో
ధారుణిపుత్రికా హృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 51

ఉ. శారదనీరజారిఘన ♦ సారసురేంద్రకరీంద్ర కాశమం
దారఫణీశశంఖప్రమ ♦ ధప్రభుమర్గపయోనిధీలస
న్నారదపారదాంబురుహ ♦ నవ్యయశోలలనా మనోహరా
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 52

ఉ. ద్వారములెల్లమూయఁబడి ♦ తాళములన్ దగిలింపబడ్డయుం
గారకవేష్టితంబగున ♦ గమ్యగృహంబునుండి భీతుఁడౌ
పూరుషునట్లుసంతరణ ♦ మున్ గనఁజాలకనుంటి సంసృతిన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన భక్తపాలనా. 53

ఉ. పూరుషుఁడాచరింపనగు ♦ పున్నెము చిన్నదియైపరంబునన్
జేరిమహోన్నతంబగును ♦ సిద్ధమటంచు వచింతురార్యులం
దారయఁదప్పలేదు సుగు ♦ ణాకర! మఱ్ఱికిబీజమెంత శ్రీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 54

ఉ. పారెమునద్రులంగడచి ♦ పంగువు మూఁగయు యుక్తియుక్తితో
భారతిపొల్చెఁబల్కెడు నె ♦ బౌసని లోకులుమెచ్చగుర్డియున్
దీరుగనన్నియుంగనుఁ ద్వ ♦ దీయదయామతి లేశమబ్బినన్
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుఖేలన! భక్తపాలనా. 55

ఉ. క్షీరములందు నీరములఁ ♦ బత్త్రిముగా నెడలించి స్వచ్ఛమౌ
క్షీరసిపాలు గ్రోలుకల ♦ హంసవిధంబున నేను భక్తి నీ
గ్రోలెదనన్ను బొందియున ♦ గోచరమైన యఘంబులెల్లనీ
వేరిచి నో విభక్తుమె గ్రహించినఁ గృపఁ జూడుమయ్య యో!
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుశీలన భక్తపాలనా! ౫౬

ఉ. మారశతంబునాఁ బోలుచు ♦ మానినిదాముకి భూషణాములన్
ధారణఁ జేసి మంచివరి ♦ ధానము గిట్టఁ దను సన్నుతించుమన్
దీరుపవిలుగా నియమ ♦ నిష్ఫలమేఁ గదతన్వి జన్మనా
తీరుఁ భక్తిలేని జగ ♦ తీధపుప్పుటికయున్ నిషిద్ధమే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుశీలన! భక్తపాలనా! 57

ఉ. క్షీరములందు శర్కరకుఁ ♦ జింతనసేయును పిత్తసంతుఁడున్
క్షారము గంజి వోసిక వి ♦ చారణసేయును పేదయట్టులే
కోరుమరుత్తమంబులను ♦ గొప్పసంబులు నిన్ను మానితో
దారగుణాఢ్య, లేనిపడ ♦ దాస్యముఁ గోరితిఁ జాలునంతియే
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుశీలన! భక్తపాలనా! 58

ఉ. ఏరుఁడనేబలాఢ్యుఁడను ♦ విశ్వములో ననుబోలువారలె
వ్వారును లేరటంచుఁ బ్రితి ♦ వారుదలంతురు మంచమందునన్
జేరినసల్లిగుట్టశ్రమ ♦ జెందుదురోర్వరే దేమిచిత్రమో
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుశీలన! భక్తపాలనా! 59

ఉ. గారము జేసి నందనుఁడు ♦ కాంక్షితవస్తువు గోరఁ దండ్రియా
పేరుభరింపఁజాలకదె ♦ పొమ్మనిదాసి నొసంగురీతినే
గోరితిముక్తి, నిచ్చువర ♦ కున్ నినువీడ, నొసంగి తండ్రియన్
పేరును పేరుకున్ దగిన ♦ ప్రేమయునిల్పుకొనన్ దలంపుమీ
ధారుణిపుత్రికాహృదయ ♦ ధామసుశీలన! భక్తపాలనా! 60